

## పాకిస్తాన్ కాదు..

# ఇకపై భగీరథ కాలనీ

ప్రత్యేక కేంద్రాల ద్వారా ఆధార్ చిరునామాలో మార్పుచేశాం

ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ 8

సూర్య
18వ వసంతంలోకి...
నేటి దినపత్రిక
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
బుధవారం 29 జనవరి 2025
పేజీలు 8




# మాకేం కనబడలేదు సార్..

## ఈట్ స్ట్రీట్ వ్యవహారంపై వీఎంసీ ఎస్టేట్ అధికారి సరికొత్త వివరణ




ఈట్ స్ట్రీట్‌లో వీఎంసీ అధికారులు ఏర్పాటు చేసిన బ్యానర్

- యథేచ్ఛగా కొనసాగుతున్న మాల్యాద్రి అక్రమ వ్యాపారం
- కరెంటు ఉన్న డబ్బులు ఎందుకు వసూలు చేస్తున్నారు
- శానిటరీ ఇన్ స్పెక్టర్‌ల ద్వారా క్లీనింగ్ జరుగుతుంటే రోజుకు రూ.100లు ఎందుకు వసూలు చేస్తున్నట్లు?
- అనధికారికంగా ఫుడ్ కోర్టులో బండ్లు పెడితే వీఎంసీకి సంబంధం లేదా
- పోలీస్, వీఎంసీ ఫుడ్ కోర్టు నిర్వహిస్తుంటే ప్రైవేట్ సెక్యూరిటీ కనబడలేదా?
- తూతూ మంత్రంగా వీఎంసీ ఎస్టేట్ అధికారుల తనిఖీలు
- ఒక్కొక్కటిగా బయటకొస్తున్న మాల్యాద్రి భాగోతాలు

వివరాలు 2లో




ప్రజా ప్రతినిధుల కనుసనల్లోన్నే..

# తెలంగాణకు అక్రమ ఇసుక రవాణా

- 210 మిషన్తో పాటు 3 టిప్పర్లను అడ్డుకున్న వైనం
- నిత్యం 30 లారీలను తెలంగాణకు అక్రమ ఇసుక రవాణా
- లక్షలాది రూపాయలు అడ్డదారిలో దండుకుంటున్న అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు




# ప్రతి ఇల్లు సూర్యఘర్

## వెలుగుల హరివిల్లు కావాలి

విద్యుత్ చార్జీలు చెల్లింపుల భారం తగ్గించాలన్నదే లక్ష్యం

పీఎం సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

ఎంపీ కేశినేని శివనాథ్, కలెక్టర్ డా.జి.లక్ష్మీశ



విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ : ప్రజలకు విద్యుత్ బిల్లుల చెల్లింపుల భారం తగ్గించేందుకు అమలు చేస్తున్న పీ ఎం సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం మిగతా 2లో

# మాకేం కనబడలేదు సార్..



**ఈట్ స్ట్రీట్ వ్యవహారంపై వీఎంసీ ఎస్టేట్ అధికారి సరికొత్త వివరణ**

**యథేచ్ఛగా కొనసాగుతున్న మాల్యాద్రి అక్రమ వ్యాపారం**

**కరెంటు ఉన్న డబ్బులు ఎందుకు వసూలు చేస్తున్నారు**

**శానిటరీ ఇన్ స్పెక్టర్‌ల ద్వారా క్లీనింగ్ జరుగుతుంటే రోజుకు రూ.100లు ఎందుకు వసూలు చేస్తున్నట్లు?**

**అనధికారికంగా ఫుడ్ కోర్టులో బండ్లు పెడితే వీఎంసీకి సంబంధం లేదా**

**పోలీస్, వీఎంసీ ఫుడ్ కోర్టు నిర్వహిస్తుంటే ప్రైవేట్ సెక్యూరిటీ కనబడలేదా?**

**తూతూ మంత్రంగా వీఎంసీ ఎస్టేట్ అధికారుల తనిఖీలు**

**ఒక్కొక్కటిగా బయటకొస్తున్న మాల్యాద్రి భాగోతాలు**

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** మా బండ్లను రానివ్వడం లేదు సార్.. ఏమో నండి మాకు కనబడడం లేదు.. మా కార్డులు లొక్కొని ఇవ్వడం లేదు సార్.. కరెంటు కు క్లీనింగ్ కు అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారు సార్.. ఏమోనండి ఎన్నిసార్లు చెప్పాలి. ప్రైవేట్ సెక్యూరిటీ తో ఆపేస్తున్నారు సార్...అలాగే కార్డు లేని వ్యక్తులు ఫుడ్ కోర్టులో బండ్లు పెడుతున్నారు సార్.. వస్తాం తనిఖీలు చేసి నిజానిజాలు తేలుస్తాంలే. ఇది కొన్ని రోజులుగా బందర్ రోడ్డు ఫుడ్ కోర్టులో జరుగుతున్న తంతు... అయితే ఇదే విషయాన్ని **నేటి దిన పత్రిక సూర్య పత్రికలో** ఫుడ్ బండ్ల యజమానుల వేధన, మాల్యాద్రి వసూళ్ళ భాగోతంపై వరుస కథనాలు ప్రచురితమయ్యాయి. దీంతో ఎట్టకేలకు రంగంలోకి దిగిన అధికారులు ఫుడ్ కోర్టులో తనిఖీలు చేపట్టారు. ఇంకేముంది అధికారులు వచ్చారు కదా మనబండ్లు మనంపెట్టుకోవచ్చు అనుకున్నారు అంతా.. కాని ఇక్కడే అధికారుల విచారణపై పెద్దఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

బందర్ రోడ్డు ఫుడ్ కోర్టులో మాల్యాద్రి పేరు ప్రతి చోట వినిపిస్తుంది. కొత్త బండ్లు పెట్టాలన్నా, ఫుడ్ కోర్టులో ఎవరు ఉండాలన్నా, ఎక్కడ ఏ ప్రదేశంలో బండి పెట్టుకోవాలన్నా మాల్యాద్రి చెప్పిందే శాసనమనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అదికారులు కొన్ని రోజులుగా ఫుడ్ కోర్టును మాల్యాద్రి చేతుల్లో పెట్టేశారన్న విమర్శలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. తాజాగా వీఎంసీ ఎస్టేట్ అదికారులు ఫుడ్ కోర్టులో అధికారులు తనిఖీలు చేపట్టారు.కొత్త బండ్లు ఏమైనా వచ్చాయా, ఉన్న వాటి పరిస్థితేంటి, కరెంటు ఎక్కడ నుంచి వస్తుంది ఎవరు ఇస్తున్నారు వారు ఎంత వసూలు చేస్తున్నారు. క్లీనింగ్ ఎవరు వసూలు చేస్తున్నారు బండ్ల యజమానులు ఎంత ఇస్తున్నారు. శానిటేషన్ ఇన్ స్పెక్టర్ కి క్లీనింగ్ కు సంబంధించి ఎంత ఇస్తున్నారు, ప్రైవేట్ సెక్యూరిటీ ఉందా లేదా అనేది ఏమీ విచారణ చేయకుండా వచ్చారు కొత్త బ్యానర్లు ఏర్పాటు చేసి మమ అనిపించి వెళ్ళిపోయార్నన ఆరోపణలు వినిపిస్తున్నాయి.

తాజాగా ఫుడ్ కోర్టులో కరెంటుకు సంబంధించి విద్యుత్ శాఖ కరెంటు ఇచ్చింది. బెలూన్‌తో కూడిన లైటింగ్ ఉంది. అక్కడ నుంచి ప్రతి బండికి కరెంటు ఇచ్చుకోవచ్చు. కాని అలా చేయకుండా మూడు జనరేటర్లు ఫుడ్ కోర్టులో ఏర్పాటు చేసి ఒక్కో బండి కాడ నుంచి అనధికారికంగా డబ్బులు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. మరోవైపు క్లీనింగ్‌కి సంబంధించి ఒక్కొక్కరినుంచి వంద రూపాయలు వసూలు చేస్తున్నట్లు సమాచారం. కాని వీఎంసీకి కట్టేంది మాత్రం 30 రూపాయలేనట. మరి మిగతా డబ్బులు ఎక్కడికి వెల్తున్నట్లు... తాజాగా వీఎంసీ అదికారులు విడుదల చేసిన ప్రకటనలో ఫుడ్ కోర్టులో ఎటువంటి దోపిడీ లేదు. ఫుడ్ కోర్టులో ఫుడ్ బండ్లు నిర్వహిస్తున్న యజమానులు ఎవరి కరెంటు ఛార్జీలు వారే చెల్లించుకుంటున్నారడంపై పెద్ద ఎత్తున విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే ఆ కరెంటు డబ్బులు ఎవరికి చెల్లి స్తున్నారనేది విచారణలో బయటకురాకపోవడం కొసమెరుపు. అలాగే ఫుడ్‌కోర్టులో మూడు జనరేటర్ల ద్వారా డబ్బులు వసూలు చేస్తున్నారనేది ప్రతిఒక్కరికి తెలుసు. శానిటరీ ఇన్ స్పెక్టర్ల ద్వారా క్లీనింగ్ జరుగుతుంది సరే మరి డబ్బులు ఎవరు వసూలు చేస్తున్నారనేది విచారణలో తేలకపోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే ఫుడ్ కోర్టులో ప్రైవేట్ సెక్యూరిటీ ని దాటుకొని వీఎంసీ అధికారులు వెళ్ళినా వారు కానరాకపోవడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

**బ్యానర్లు పెట్టారు ... తొలగించారు**




అర్ధరాత్రి వీఎంసీ ఎస్టేట్ ఆర్ ఐ తన సిబ్బందితో వచ్చి మరీ బ్యానర్లు ఏర్పాటు చేశారు. రాత్రి 10.30 నుంచి 12.30 దాకా ఫుడ్ కోర్టు నిర్వహణ ఉంటుంది. అనధికారికంగా ప్రైవేట్ వ్యక్తులకు డబ్బులు ఇవ్వవద్దు అని బ్యానర్లు ఏర్పాటు చేశారు. ఇంతలో ఏం జరిగిందో తెలియదు బ్యానర్లను మధ్యాహ్నం కల్లా తొలగించారు.అయితే రాజకీయ ఒత్తిళ్ళ కారణంగానే తొలగించారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. చూడాలి ఇప్పటికైనా వీఎంసీ కమిషనర్ జోక్యం చేసుకోని పూర్తిస్థాయిలో విచారణ జరిపితే ఫుడ్ కోర్టులో మరిన్ని అక్రమాలు వెలుగులోకి వస్తాయంటున్నారు ఫుడ్ కోర్టు వ్యాపారులు.



ఫుడ్ కోర్టులో అనధికారికంగా మాల్యాద్రి తరపు వారు వచ్చి కరెంటు, క్లీనింగ్ కు అదనంగా వసూలు చేస్తున్నారు. నెంబర్ కార్డు వారి వద్దే ఉంచుకొని కొత్త వ్యక్తులకు వీఎంసీ పర్మిషన్ లేకుండానే ఇచ్చేస్తున్నారు. వీఎంసీ కమిషనర్‌కు ఫిర్యాదు చేసేందుకు ప్రయత్నించినా నా కంప్లైంట్ తీసుకోలేదు. అధికారులు స్పందించి ఫుడ్ కోర్టులో అక్రమాలపై పూర్తి విచారణ చేయాలని కోరుతున్నాం.

**- తోకల శ్యామ్ కుమార్, ఫుడ్ కోర్టు వ్యాపారి**

---

**ప్రజా ప్రతినిధుల కనుసనల్లోన్నే..**

## తెలంగాణకు అక్రమ ఇసుక రవాణా



**వత్సవాయి, జనవరి 28, మేజర్ న్యూస్ :** మండలంలో ఇందుగపల్లి గ్రామ ఇసుక క్వారీ లో అర్ధరాత్రి అక్రమంగా ఇసుక రవాణాను వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరావు, వైసిపి నాయకులతో కలిసి అడ్డుకున్నారు. 210 మిషన్ తో మూడు టిప్పర్లకు లోడింగ్ చేస్తుండగా అడ్డుకున్న వైనం. ప్రతిరోజు అర్ధరాత్రి సమయంలో సుమారు 30 టిప్పర్లతో అక్రమంగా ఇసుకను లోడింగ్ చేసి తెలంగాణ ప్రాంతానికి అక్రమ రవాణా చేస్తూ లక్షలాది రూపాయలు దండుకుంటున్న అధికార పార్టీ నాయకుల అని అంటున్నారు.ఈ సందర్బంగా నియోజకవర్గ ఇన్చార్జ్ తన్నీరు నాగేశ్వరావు మాట్లాడుతూ నిత్యం వందలాదిగా టిప్పర్లు క్వారీ నుంచి రాత్రి 11 గంటల నుంచి ఉదయం ఐదు గంటల లోపల ఇసుకను లారీల ద్వారా వల్లభి మీదుగా ఖమ్మం తెలంగాణకు ట్రాన్స్పోర్ట్ చేస్తున్నారని సదరు డ్రైవరు తెలియజేసారని ఆయన అన్నారు. విజయవాడ ఎంపీ కేశి నేని చిన్ని, స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ అండదండలతోనే ఈ అక్రమ ఇసుక రవాణా జరుగుతుందని ఆయన అన్నారు. నియోజకవర్గంలో రెవెన్యూ,, పోలీస్ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న వినిపించుకునే నాధుడే లేదని ఆయన అన్నారు. అక్రమ ఇసుక రవాణాన్ని వెంటనే ఆపకపోతే ప్రజల తరపున వైసిపి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతుం దని ఆయన హెచ్చరించడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ అధ్యక్షులు వాసిరెడ్డి కృష్ణారావు, గ్రామ నాయకులు కిలారి హనుమయ్య, రాయల సూర్యనారాయణ, లక్ష్మ రెడ్డి, చావా రాజా, మాజీ మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, జిల్లా కార్యదర్శి మాతంగి నాగబాబు, బుల్లయ్య, తదితరులు ఈ అక్రమ రవాణాన్ని అడ్డుకోవడం జరిగిందన్నారు.

## గంజాయి కేసులలో 5 మంది నిందితులను అరెస్ట్

**సుమారు రూ.45 వేల విలువైన 8.7 కేజీల గంజాయి, సెల్ ఫోన్లు స్వాధీనం**



**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** సిటి టాస్క్ ఫోర్సు, లా & ఆర్డర్ బృందాలకు రాబడిన పక్కా సమాచారం మేరకు సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని కుద్దుస్ నగర్ ఏరియాలో అనుమానంగా తిరుగుతున్న 5 గురిని అదుపులోనికి తీసుకుని విచారించి వారి వద్ద నుండి సుమారు 45 వేల రూపాయల విలువైన 8.7 కేజీల గంజాయిని, 05 సెల్ ఫోన్ లను స్వాదీనం చేసుకుని అరెస్ట్ చేయడం జరిగింది. విచారణలో నిందితులు కుద్దుస్ నగర్ ఏరియాకు చెందిన యలగందుల సల్మాన్ రాజు అలియాజ్ నాని, పూర్ణానంద పేటకు చెందిన పాటిబండ్ల క్రాంతి చైతన్య అలియాజ్ లోలా, కేదారేశ్వర పేటకు చెందిన జయరాజు విష్ణు వర్ధన్ అలియాజ్ విష్ణు, పెజ్జోనిపేటకు చెందిన పుట్ట రేవంత్ కుమార్ అలియాజ్ బన్ను, పెజ్జోనిపేటకు చెందిన బుడిపోగు మహేష్ అలియాజ్ బెటా తెలిసింది. వీరందరూ వేరు వేరు మార్గాల ద్వారా గంజాయికి అలవాటు పడి, సులభంగా డబ్బులు సంపాదించడానికి గంజాయిని అక్రమంగా కొనుగోలు చేసి వాటిని విజయవాడలోని పలు ప్రాంతాలలోని యువకులకు అమ్మి వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తున్నారు.

**సమాచారం అందించండి :** ప్రజలందరూ మీ పరిసర ప్రాంతాలలో ఏమైనా గంజాయి సాగు, మత్తుపదార్ధాలను రవాణా, విక్రయించడం, సేవించడం వాటికి సంబంధించిన సమాచారాన్ని ఈ క్రింది తెలిపిన ప్రత్యేక నెంబర్ 9121162475, మెయిల్ ఐడీ antinarcoticcell@vza.appolice.gov.in ద్వారా నార్కోటిక్ సెల్ పోలీస్ వారికి తెలియజేయగలరు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచబడునని పోలీస్ కమీషనర్ రాజ శేఖర బాబు తెలిపారు.

## ప్రతి ఇల్లు సూర్యఘర్ వెలుగుల హరివిల్లు కావాలి

(మొదటిపేజీ తరువాయి)

చేసుకుని ప్రతి ఇంటిని సూర్యఘర్ వెలుగులతో నింపి హరివిల్లు చేసుకోవాలని, సోలార్ ప్యానెల్ కనెక్షన్‌ల కొరకు తక్షణమే పేర్లు నమోదు చేసుకోవాలని ఎంపీ కేశినేని శివనాథ్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశలు పిలుపునిచ్చారు. సూర్యఘర్ పథకం పై ప్రజలలో అవగాహన కల్పించేందుకు నిర్వహించిన ర్యాలీని మంగళవారం ఎంపీ కేశినేని శివనాథ్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పటమట ఎన్‌టిఆర్ సర్కిల్ నుండి ప్రారంభించి గురునానక్ కాలనీ వరకు ప్రజలతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం గురునానక్ కాలనీలో సోలార్ ప్యానెల్‌ను అమర్చిన గృహాన్ని సందర్శించి లబ్దిదారుని అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ ప్రజలకు విద్యుత్ చెల్లింపుల బారాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం పీఎం సూర్యఘర్ పథకాన్ని అమలు చేస్తుందన్నారు. అతి తక్కువ ఖర్చుతో లబ్దిదారులు ఇంటి పై సోలార్ ప్యానెల్‌ను ఏర్పాటు చేసుకోవడం ద్వారా తయారైన విద్యుత్‌ను ఉచితంగా గృహ అవసరాలకు వినియోగించుకోవడం ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లింపులు చెల్లించవలసిన అవసరం ఉండదన్నారు. తద్వారా ఎంతో ఆర్థిక ప్రయోజనం పొందగలుగుతారన్నారు. లబ్దిదారులు రూ. 2 లక్షల విలువైన 3 కేడబ్ల్యూ సోలార్ ప్యానెల్‌ను రూ. 78 వేల ప్రభుత్వ రాయితీతో ఇంటి కప్పుపై ప్యానెల్స్‌ను ఏర్పాటు చేసుకోవలసి ఉంటుందన్నారు. రూ. 2 లక్షల విలువైన 3 కేడబ్ల్యూ సోలార్ ప్యానెల్‌ను రూ. 78 వేల రాయితీతో ఇంటి పైకప్పుపై ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. రాయితీ మినహా మిగిలిన సొమ్మును తక్కువ వడ్డీతో బ్యాంకు రుణంగా పొందొచ్చన్నారు. దాదాపు 20 ఏళ్లపాటు ఉచితంగా సౌర విద్యుత్‌ను పొందొచ్చని వివరించారు. 3 కేవీ వ్యవస్థ ద్వారా నెలకు 300 యూనిట్ల వరకు విద్యుత్‌ను ఉత్పత్తి చేయొచ్చని.. మన అవసరాలకు సరిపడా మిగిలిన సౌర విద్యుత్‌ను గ్రిడ్‌కు ఇవ్వడం ద్వారా ఆదాయం పొందవచ్చునని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు.

జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ మాట్లాడుతూ సూర్యఘర్ పథకం ద్వారా జిల్లాలో 2 లక్షల ఇళ్ళకు సోలార్ విద్యుత్ ప్యానెల్‌ను అమర్చి జిల్లాను అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందన్నారు. 1లక్ష మందికి పైగా లబ్దిదారులకు బ్యాంకుల నుండి రుణాలను మంజూరు చేయాలని నిర్ణయించామన్నారు. ఇప్పటివరకు సుమారు 800 మంది లబ్దిదారులు రుణాల కొరకు ధరఖాస్తు చేసుకోవడం జరిగిందని ఇందులో 700 మందికి పైగా లబ్దిదారులు 10 శాతం భాగస్వామ్యాన్ని చెల్లించడం జరిగిందన్నారు. బ్యాంకు నుండి రుణం పొందిన లబ్దిదారులు సూర్యఘర్ పథకం ద్వారా ఉచితంగా విద్యుత్‌ను వినియోగించుకుని ప్రతి నెల సాదరణ విద్యుత్ బిల్లు చెల్లించడం ద్వారా ఆదా అయ్యే సొమ్మును బ్యాంక్ రుణం కింద చెల్లిస్తే రుణం తీరుతుందన్నారు. లబ్దిదారులు ఇంటి కప్పుపై ప్రభుత్వ రాయితీతో పాటు అతి తక్కువ ఖర్చుతో సోలార్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసుకొని ఉచితంగా విద్యుత్‌ను వినియోగించుకుని ప్రజలకు కరెంట్ బిల్లుల భారాన్ని తగ్గించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. లబ్దిదారులు సూర్యఘర్ పథకం కింద రుణం కొరకు ధరఖాస్తు చేసుకుంటే కాలయాపన చేయకుండా స్వీకరించిన ధరఖాస్తులను పరిశీలించి తక్షణమే రుణాలను మంజూరు చేయాలని బ్యాంకర్లకు సూచించామన్నారు. ఇప్పటివరకు దాదాపు 70 వేల మంది లబ్దిదారులు ప్యానెల్‌ను పొందేందుకు పేర్లను నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. స్వయం సహాయక సంఘ మహిళలు కూడా పెద్దఎత్తున రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారన్నారు. ప్రజలు సౌర శక్తి విద్యుత్‌ను వినియోగించుకోవడం ద్వారా కాలుష్య రహిత పర్యావరణ హిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు.

అనంతరం గురునానక్ నగర్‌లో సోలార్ విద్యుత్ ప్యానెల్‌ను అమర్చుకున్న మన్న నాగ భాస్కరాంబ గృహనికి వెళ్ళి ఇంటి పై కప్పుపై సోలార్ ప్యానెల్‌ను పరిశీలించి సోలార్ ప్యానెల్ ద్వారా విద్యుత్ తయారి వినియోగం వివరాలను అడిగి తెలసుకుని లబ్దిదారుని అభినందించారు. సూర్యఘర్ అవగాహన ర్యాలీలో మున్సిపల్ కమీషనర్ హెచ్‌యం ధ్యాన చంద్ర, అదనపు కమీషనర్ డా. డి. చంద్రశేఖర్ పివోయుసిడి పి. వెంకటనారాయణ, జోనల్ కమీషనర్ ప్రభుదాస్, డీఆర్‌డీఏ పీడీ కె. శీనివాస్‌రావు, ట్రాన్స్ కో ఎస్ఇ ఎ. మురళిమోహన్, కార్పోరేటర్ చెన్నుపాటి ఉషారాణి, ముమ్మనేని వెంకటప్రసాద్ స్థానిక నాయకులు గద్దె క్రాంతి కుమార్ స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభా పురస్కారం అందుకున్న సబ్ జైలర్ పిళ్లా



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ చేతుల మీదుగా, రిపబ్లిక్ డే సందర్భంగా ఉత్తమ ప్రతిభా పురస్కారాలు సబ్ జైల్ సూపరింటెండెంట్ పిళ్లా రమేష్, హెడ్ వార్డర్ కె ఆర్ కే ఎస్ నాగరాజు, వార్డర్ కే బాలాజీ,హోంగార్డు ఫికూబ్, హెచ్ జి నాగలక్ష్మిలు ఉత్తమ ప్రతిభ పురస్కారాలు అందుకున్నారు.ఒకే సబ్ జైలు నుండి ఇన్ని ప్రతిభ పురస్కారాలు దక్కడం అరుదైన విషయం.దీనికి ప్రధాన కారణం జైలు సూపరిం టెండెంట్ పిళ్లా రమేష్ సేవలే అని చెప్పక తప్పదు. జైలు సూపరింటెండెంట్గా గత రెండు సంవత్సరములు పైగా విశిష్ట సేవలు అందిస్తూ, ఖైదీలలో సత్ ప్రవర్తన, మానసిక వికాసం, సేవా దృక్పథం, అంకిత భావం, పెంపొందించడానికి, పలువురు వ్యక్తిత్వ వికాస నిపుణులతో ప్రత్యేక శిక్షణా తరగతులను నిర్వహించడం రమేష్ కే దక్కింది.అంతేగాక సబ్ జైల్ ప్రాంగణాన్ని అందంగా, సుందరంగా తీర్చిదిద్దడంలో విశిష్ట ఖ్యాతి గాడించారు.వీరి సేవలతోపాటు వీరి సిబ్బంది సేవలు కూడా గుర్తించి, సబ్ జైల్ సిబ్బందికే ఎక్కువ ప్రతిభా పురస్కారాలు దక్కడం రమేష్ ఘనతే అని చెప్పవచ్చు. జైలు ఖైదీలలో మానసిక పరివర్తన తేవడానికి, తిరిగి వారు నేర ప్రవృత్తికి అలవాటు పడకుండా,జైలు జీవితం అనంతరం, వారికి ఇష్టమైన రంగాలలో పనులు చేసుకుంటూ, స్వయం శక్తితో ఎదిగేలాగా ప్రోత్సాహాన్ని అందించే ఘనత రమేష్ కే దక్కింది అని పలువురు వక్తలు కొనియాడారు.

## ఈవీఎం గోదామును పరిశీలించిన జిల్లా కలెక్టర్ డీ.కే. బాలాజీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల (ఈవీఎం) గోడౌన్ కు పటిష్ట భద్రత కల్పించినట్లు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు. సాధారణ తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్ లోని ఈవీఎంలను భద్రపరిచే గోదామును మంగళవారం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పరిశీలించారు.



గోదాముకు సీసీ టీవీ కెమెరాలతో చేసిన భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవీఎం, వీవీ ప్యాట్ గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను అందజేయడం జరుగుతుందన్నారు. తనిఖీలో ఎలక్షన్ డిటి యం.వి.శ్యామ్ నాథ్, కోఆర్డినేషన్ సెక్షన్ డిటి వై. లక్ష్మీనారాయణ ఉన్నారు.

## కూటమి ప్రభుత్వంలో సూపర్ సిక్స్ పథకాలు విఫలం



**పెడన, మేజర్ న్యూస్ :** ఎన్నికల లో అధికారంలోకి రావడం కోసం వివిధ పార్టీలతో పొత్తు కలుపుకొని కూటమిగా ఏర్పడి సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని ప్రజలను నమ్మబలికి అధికారంలోకి వచ్చి వాటిని విస్మరిస్తున్నారని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ సొంటి నాగరాజు ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈ మేరకు పట్టణంలో గల తన పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సొంటి మాట్లాడుతూ అధికారంలోకి రావడం కోసం అనేక రకాల సంక్షేమ పథకాలను ప్రవేశపెడతామని ప్రజలను నమ్మబలికి ఇప్పుడు వాటి జాడే లేకుండా చేస్తున్నారని ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో స్థానిక మంత్రి గా పనిచేసిన జోగి రమేష్ అనుచరులు విచ్చలవిడిగా మైనింగ్ పాల్పడ్డారని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మట్టిని అమ్మేసుకుని నియోజకవర్గాన్ని నాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు ఈ కూటమి ప్రభుత్వ అధికారంలో కూడా భూ ఆక్రమణలు, మైనింగ్లు విచ్చలవిడిగా ఉన్నాయని అన్నారు. తమ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిలారెడ్డి ఆదేశాల మేరకు వీటిపై పోరాటానికి సిద్ధంగా ఉంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు మస్తాన్ తదితరులు ఉన్నారు.

# రాష్ట్రాన్ని పరిశ్రమలవాడగా మార్చేందుకు చంద్రబాబు కృషి

### ఎమ్మెల్యే కుమార్ రాజా



**పామర్రు జనవరి 28 మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం బాధ్యతలు చేపట్టిన ఏడు నెలల కాలంలోనే ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ, పెట్టుబడులకు పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తూ, పరిశ్రమల వాడగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని పామర్రు శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. పామర్రు లోని నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పెట్టుబడులకు అనుకూలంగా మారుస్తూ యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి పనిచేస్తున్నారన్నారు. ఇప్పటికే లక్షల కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి తెచ్చిన ఆయన రానున్న కాలంలో మరిన్ని పెట్టుబడులను రాబట్టి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పని చేస్తున్న ముఖ్యమంత్రికి ఈ సందర్భంగా కుమార్ రాజా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే గత ప్రభుత్వంలో ఎన్నో అవమానాలను, ఇబ్బందులను ఎదుర్కొని యువత భవిష్యత్తు కోసం, భావితరాల భవిత కోసం యువగళం పేరుతో పాదయాత్ర ప్రారంభించిన యువ నాయకుడు, రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్కు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. యువగళం యాత్రను ప్రారంభించి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ నిరంకుశత్వానికి, దుర్మార్గ, నియంత పాలనకు స్వస్తి పలకాలనే లక్ష్యంతో యువగళం యాత్ర పేరుతో ముందడుగు వేసిన ఆయన పట్టుదల, నిర్భయం మర్చిపోలేనివన్నారు. రాష్ట్రంలోని 97 నియోజకవర్గాల్లో 226 రోజులపాటు సుదీర్ఘ పాదయాత్ర చేసిన లోకేష్ యువతలో స్ఫూర్తినింపారని పేర్కొన్నారు. తన పాదయాత్రలో ప్రజలు చెప్పిన సమస్యలపై దృష్టి సారిస్తూ వారికి అండగా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు నిలబడుతూ వారి సమస్యలను పరిష్కరిస్తున్నారన్నారు. అలాగే పట్టుదల, దృఢనిశ్చయంతో యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో దావోస్ లో ఆయన చేసిన ప్రతిపాదనలు, సమీక్షలు ఆదర్శనీయమన్నారు. ఎల్లప్పుడూ కార్యకర్తలకు అండగా నిలబడుతూ, వారికి చేయూతనిస్తూ పార్టీ కోసం శ్రమించే వారికి ప్రత్యేకంగా ట్రస్టు ను ఏర్పాటు చేసి వారి కుటుంబాలను ఆదుకుంటున్న లోకేష్ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుమార్ రాజా ఆకాంక్షించారు.

## పట్టణంలో నేరాలు తగ్గటానికి షాపులలో నిఘా నేత్రాలు ఏర్పాటు చేయండి



**జగ్గయ్యపేట,జనవరి 28, మేజర్ న్యూస్ :** పట్టణం హైవే మీద గల వెంకట సాయి ఫుడ్ ప్లాజా కాన్ఫరెన్స్ హాల్లో విజయవాడ సిపి ఆదేశాలు,నందిగామ సబ్ డివిజన్ ఏసిపి సూచనల మేరకు సిసి కెమెరాల ఏర్పాటు పై సమావేశం జరిగింది.జగ్గయ్యపేట పట్టణ పోలీసులు ఆధ్వర్యంలో ప్రైవేటు మెడికల్ %డ% హెల్త్ ల్యాబ్ లు, పలు వ్యాపార పోలీస్ సురక్ష టీం సభ్యులకు, మెడికల్ ఫీల్డ్ కు సంబంధించిన అన్ని విభాగాల వారితో సమావేశం ఏర్పాటు జరిగింది.ఈ సమావేశంలో సిఐ పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జగ్గయ్యపేట పట్టణంలో నేరాల నివారణ కోసం నిఘా నేత్రలు కోసం సిసి కెమెరాలను ప్రతి షాపులు,ప్రైవేటు హాస్పిటల్స్,మెడికల్ ల్యాబ్ లో వద్ద ఏర్పాటు చేసి,నేర రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన తెలియజేశారు.పట్టణ యస్ఐ జి రాజు మాట్లాడుతూ పట్టణంలో ప్రధానంగా 25 కేంద్రాలను గుర్తించడం జరిగింది.ఈ కేంద్రాల నుండి 100 సిసి కెమెరాలను నూతనంగా ఏర్పాటు చేయాలని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ యస్ఐ 2 యం వెంకటేశ్వరరావు, డాక్టర్స్ మెడికల్, ల్యాబ్ పలువురు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కరూ సోలార్ ఏర్పాటు ద్వారా ఖర్చుని ఆదా చేసుకోవచ్చు

### ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



**జగ్గయ్యపేట,జనవరి 28, మేజర్ న్యూస్ :** పట్టణంలో పురపాలక సంఘ పరిధిలో మంగళవారం ప్రధానమంత్రి సూర్య ఘర్ పై పుర ప్రజలకు అవగాహన కల్పించుట ద్వారా మెగా ర్యాలీని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ రాబోవు భవిష్యత్తు కాలం మొత్తం సౌరశక్తి మీద ఆధారపడి ఉంటుందని, ప్రతి ఒక్కరు సోలార్ నీ ఏర్పాటు చేసుకుని ఖర్చుని ఆదా చేసుకోవచ్చు అని తద్వారా ఆదాయం పెంచుకోవచ్చని, సౌరశక్తి ద్వారా కాలుష్యాన్ని నివారించవచ్చని ఆయన తెలిపారు. సచివాలయ సిబ్బంది సోలార్ సిస్టం యొక్క ఉపయోగాలను పుర ప్రజలకు తెలియజేసి తద్వారా రిజిస్ట్రేషన్ లను పెంచవలసిందిగా జగ్గయ్యపేట నియోజకవర్గంలో అత్యధిక రిజిస్ట్రేషన్ నమోదు చేయించవలసిన, చేయుటకు కృషి చేయవలసిందిగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ ఉమామహేశ్వర రావు, తహసిల్దార్ మనోహర్, కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి, సచివాలయం సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది, మెప్మా ఆర్పీలు, పురపాలక సిబ్బంది, పట్టణ ప్రజలు, కమిషనర్, జగ్గయ్యపేట పురపాలక సంఘం తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి రైతులకు నష్టపరిహారం చెల్లించాలంటూ నిరసన





**జగ్గయ్యపేట, జనవరి 28, మేజర్ న్యూస్ :** ఏరుకుళ్ళు తెగులు వలన నష్టపోయిన మిర్చి పంట రైతులకు ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ రైతు, కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పట్టణ తహసిల్దార్ కార్యాలయం ముందు బైఠాయించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రైతు సంఘం డివిజన్ నాయకులు కాకనబోయిన లింగారావు మాట్లాడుతూ మండలంలోని రామచంద్రుని పేట, షేర్ మహమ్మద్ పేట, తక్కెళ్లపాడు, బూదవాడ తదితర గ్రామాల్లో మిర్చి పంట ఏరుకుళ్ళు తెగులు సోకి పంట ఎండిపోయింది దీంతో రైతుల చేతికి అందిన పంట నష్టపోవడంతో లక్షలాది రూపాయలు నష్టం వాటిల్లింది. కాబట్టి ప్రభుత్వం తక్షణమే పంట నష్టపరిహారాన్ని అంచనా వేసి ఎకరానికి లక్ష రూపాయలు నష్టపరిహారం అందించాలని, పండిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, జస్టిస్ స్వామినాథన్ కమిటీ సిఫార్సులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల తహసిల్దార్ కార్యాలయం సిబ్బంది, శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్, మాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను, హార్టికల్చర్ అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు ఎస్ నాగమణి కోట కృష్ణ దంతాల నరేంద్ర రావెళ్ళ శేషు వివి రాంప్రసాద్ కే వెంకటేశ్వరరావు, షేక్ గౌస్ మియా, కోట రవికుమార్, రామచంద్రున్నపేట సర్పంచ్ మద్దుల రామకృష్ణ, రైతులు పుట్టం అనంత రాములు, ఆరెగడ్డ పెద్ద వెంకయ్య, రాయల నరసింహారావు, కమ్మలపల్లి అప్పారావు, సుక్క యాకోబు, బొల్లు నాగేశ్వరరావు, మద్దుల శ్రీనివాసరావు, మద్దుల లక్ష్మణ, కమ్మలపల్లి వినోద్, సుక్క రాజు, సుక్క శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# నగర ప్రజల జీవనోపాధి కొరకు సిటీ లైవ్లీహుడ్ మిషన్



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగర ప్రజల జీవనోపాధి మెరుగుపడేలా నిపుణులను ప్రణాళికలు సిద్ధం చేయమన్నారు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర. మంగళవారం ఉదయం ప్రధాన

## ప్రణాళిక కోసం నిపుణులతో సమావేశం

కార్యాలయంలో గల తమ చాంబర్లో కేంద్ర ప్రభుత్వం వారి నేషనల్ అర్బన్ లైవ్లీ హుడ్ మిషన్ 2.0 పథకంలో భాగంగా నేషనల్ ఇన్స్టిట్యూట్ మైక్రో స్మాల్ మీడియం ఎంటర్ప్రైజ్ నిపుణులతో కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ నగర ప్రజల జీవనోపాధి మెరుగుపడేలా వారికి అవసరమైన ప్రణాళికను సిద్ధం చేయాలంటూ నిపుణులైన నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫ్యాకల్టీ మెంబర్ రాజేంద్ర ప్రసాద్ ను ఆదేశించారు. అందులో భాగంగా అవసరమైన నైపుణ్య శిక్షణ, షెల్టర్ హోమ్ తదితర అంశాలు ఒక నెల గడువు ఇస్తూ క్షుణ్ణంగా పరిశీలించి నివేదికను సమర్పించాలన్నారు. నివేదిక అనుగుణంగా నగర ప్రజల జీవనోపాధి మెరుగుపడేలా సిటీ లైవ్ లీ హుడ్ యాక్షన్ ప్లాన్ ద్వారా ప్రజల ఆర్థిక పురోగతిని సాధించవచ్చు అని తెలిపారు. ఈ సమావేశంలో విజయవాడ నగర పాలక సంస్థ ప్రాజెక్టు ఆఫీసర్ (యు సి డి) పి వెంకటనారాయణ, అసిస్టెంట్ ఫ్యాకల్టీ మెంబర్ సాయి పాల్గొన్నారు.

## కేజీబీవీలో సామాజిక తనిఖీ



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** స్థానిక కస్తూరి బా గాంధీ బాలికల విద్యాలయంలో 2024, 25 విద్యా సంవత్సరానికి సంబంధించిన వాటిపై అధికారులు సామాజిక తనిఖీలు నిర్వహించారు. రాష్ట్ర డిసోర్స్ పర్సన్ బి సూర్యనారాయణ, జిల్లా రిసోర్స్ పర్సన్ మణికుమార్ల ఆధ్వర్యంలో ఈ తనిఖీలు జరిగాయి. పాఠశాలల్లో ప్రభుత్వ నిధులు వినియోగం, పాఠశాల నిర్వహణ, పర్యవేక్షణ పై సామాజిక తనిఖీలు నిర్వహించారు. అనంతరం రికార్డులు పరిశీలన, స్టాక్ వివరాలు, తరగతి గదులు డార్మటరిలను పరిశీలించి విద్యార్థుల సమస్యలు విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీల నివేదిక ఉన్నతాధికారులకు సమర్పిస్తామని సూర్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్.కె మీరున్నిసా పాల్గొన్నారు.

## గొట్టుముక్కలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం




**కంచికచర్ల జనవరి 28 మేజర్ న్యూస్ :** గొట్టుముక్కల గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులకు పంట నమోదు అవశ్యకత, నేల సంరక్షణ, నాణ్యమైన పంటలను సాగు చేయడం ద్వారా మన ఆరోగ్యం కాపాడుకోవడం, సబ్సిడీ లో అందుబాటులో ఉన్న కిసాన్ డ్రోన్ గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నందిగామ డివిజన్ వ్యవసాయ సహాయ సంచలకులు కె శ్రీనివాస్, మండల వ్యవసాయ ఆధికరి కె. విజయ్ కుమార్, గ్రామ వ్యవసాయ సహాయకులు అనిల్, రైతులు పాల్గొన్నారు.

## పరిషత్ అవార్డు గ్రహీతలను సన్మానించిన ఎంపీపీ



నందివాడ,మేజర్ న్యూస్: మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అబివృద్ధి అధికారిగా పనిచేయుచున్న పి.మల్లేశ్వరి ఎంపీడీవో సిహెచ్.శ్రీనివా స రావు సీనియర్ సహాయకులు, శ్రీ.కె.సురేష్ బాబు పంచాయతీ కార్యదర్శి గ్రేడ్ 2 టనందివాడ గ్రామ పంచాయతీ, కుమారి యం.ఉషా రాణి గ్రేడ్ 5 పంచాయతీ కార్యదర్శి టపెదవిరివాడ గ్రామ పంచాయతీ రిపబ్లిక్ డే గణ తంత్ర దినోత్సవము సందర్భముగా అన్ని అంశాల్లో ఉత్తమ ప్రదర్శన గాను ఉత్తమ ఉద్యోగ అవార్డు వచ్చిన సందర్భముగా మంగళవారం మండల పరిషత్ అద్యక్షులు పెయ్యల ఆదాం ఆద్వర్యంలో కె.కోటేశ్వరరావు పరిపాలనదికారి, విస్తరణాధికారి యం.అమీర్ బాషా, అవార్డు గ్రహీతలను సన్మానించారు. ఈ కార్యక్రమంలోమండల పరిషత్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## మొక్కజొన్నలో సస్యరక్షణ తప్పనిసరి : ఏ.డీ.ఏ జి.కెన్నడి.



**ఏ.కొండూరు మేజర్ న్యూస్ :** మొక్కజొన్న పంటలు ప్రధానంగా గులాబీరంగు కాండం తొలుచు పురుగు, కత్తెర పురుగు నష్టాన్ని కలుగజేస్తున్నాయని ఏడిఏ కెనడీ పేర్కొన్నారు. ఏ కొండూరులో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడిఏ మాట్లాడుతూ కత్తెర పురుగు నివారణకు విత్తన శుద్ధి, ఎర్ర పంటలు వాడటం, అలాగే ఎకరానికి 4 లింగాకర్షణ బుట్టలు పెట్టుకొని పురుగు ఉనికిని గమనిస్తూ ఉండాలన్నారు. అలాగే వేప నూనె 3000 పి.పి.ఎం. ఎకరానికి 600 మిల్లీమీటర్లు పిచికారి చేసుకోవాలన్నారు. తొలి దశలో లద్దె పురుగులను నివారించడానికి క్లోరిపైరిఫాస్ 500 మి.లీ. ఒకవేళ పురుగు ఎక్కువగా ఉంటే ఇమామెక్టిన్ బెంజోయేట్ (5% ఎస్జీ) 80 గ్రాములు లేదా స్పైనో సాడ్ (45% ఎస్సీ) 60 మిల్లీలీటర్లు సుడులలో లేదా మొవ్వ లోపలి ఆకులు తడిచేటట్లు బ్యాటరీ ప్రేయర్ తో పిచికారి చేయాలని రైతులకు సూచించారు.

**ఏ.వో. టిప్పుసుల్తాన్ మాట్లాడుతూ..** గులాబీ రంగు కాండం తొలుచు పురుగు యాజమాన్యంలో భాగంగా క్లోరాంట్రానీలిప్రోల్ 60 మి.లీ. ఎకరానికి విత్తిన 15 రోజులకుబీ అలాగే 30 నుంచి 35 రోజులకు కార్బోఫురాన్ 3జి గుళికలను ఎకరానికి 3 కేజీల చొప్పున మొవ్వులో వేసుకోవాలి అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆర్.యస్.కె. సిబ్బంది ఎమ్.సురేష్, రైతులు పాల్గొన్నారు.

## 7వ డివిజన్ చిలకలపూడిలో పారిశుధ్యాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ డీ కే బాలాజీ



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** నగరంలో పారిశుధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పారిశుద్ధ్యం మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మున్సిపల్ అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ మంగళవారం ఉదయం 1, 7వ డివిజన్లో పర్యటించి పారిశుద్ధ్యం పరిస్థితులు పరిశీలించారు. చిలకలపూడి పాండురంగ స్వామి టెంపుల్ ప్రాంతంలో జిల్లా కలెక్టర్ డోర్ టు డోర్ పర్యటించి ఇళ్ల యజమానులు తడి చెత్త పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ విషయంలో హౌస్ హోల్డ్ అందరికీ అవగాహన కల్పించాలని మునిసిపల్ సిబ్బందికి సూచించారు. నగరంలో ప్రతి షాపు ముందు తడి /పొడి చెత్తలు వేయుటకు 2 డస్ట్ బిన్స్ ఏర్పాటు చేసుకోవాలని, తడి, పొడి చెత్తలను వేరువేరుగా మున్సిపల్ సిబ్బందికి అందించాలని సూచించారు. చెత్త ఎక్కడపడితే అక్కడ పడకుండా డస్ట్ బిన్స్ ఉపయోగించాలని షాపుల యజమానులకు సూచించారు.ప్రతి షాపుల వద్ద నుండి శానిటేషన్ సిబ్బంది వాహనాలలో చెత్తను సేకరించి తరలిస్తారని తెలిపారు.నగరంలో నిర్మించిన డ్రైన్లు అక్కడక్కడ కనెక్టివిటీ లేదని, డ్రైన్ల గ్యాప్ లు అన్ని కనెక్ట్ చేసే పనులు చేపట్టాలన్నారు. బందరు ఆర్డీఓ కే స్వాతి, నగర పాలక సంస్థ కమిషనర్ బాపిరాజు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.



## వెంకటేశ్వర స్వామి దేవాలయంలో హుండీల లెక్కింపు

**పామర్రు జనవరి 28 మేజర్ న్యూస్:** పమిడిముక్కల మండలం మంటాడ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం హుండీల లెక్కింపు కార్యక్రమం జరిగింది. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ఎ.రామ్మోహనరావు, దేవాలయ కార్య నిర్వహణ అధికారి ఆర్. మాధవిలత, దేవాదాయ శాఖ గన్నవరం ఇన్స్పెక్టర్ అనురాధల పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మూడు నెలలకు సంబంధించి తొమ్మిది హుండీల లెక్కింపు ద్వారా రూ.6,77,020ల ఆదాయం లభించినట్లు కార్య నిర్వహణ అధికారి మాధవిలత తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక కుటుంబ సభ్యులు, ఆలయ సిబ్బంది, సేవాసమితి సభ్యులు పాల్గొని హుండీల లెక్కింపు కార్యక్రమం చేపట్టినట్లు ఆమె తెలిపారు.

## ప్రజా ఫిర్యాదు కార్యక్రమంలో ప్రభుత్వ విప్ సౌమ్య



**నందిగామ, జనవరి 28, మేజర్ న్యూస్ :** మంగళగిరి లోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజలు, పార్టీ శ్రేణుల సమస్యల్ని స్వయంగా తెలుసుకోవడానికి తెలుగుదేశం పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది.ఇందుకోసం తెలుగుదేశం కేంద్ర కార్యాలయంలో “ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ”కు శ్రీకారం చుట్టారుఇక్కడి కార్యాలయంలో మంత్రితో పాటు రోజుకో ముఖ్యమైన నేత అందుబాటులో ఉంటారు.టీడీపీ అధినేత చంద్రబాబు ఆదేశాల మేరకు ఆదివారాలు మినహా రోజుకు ఇద్దరు చొప్పున పార్టీ కార్యాలయంలో ముఖ్యనేతలు ఉంటూ వినతులు తీసుకుంటున్నారు.కాగా మంగళవారం నాడు బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవితమ్మ, ఏపీ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వినతులు స్వీకరించి వాటి పరిష్కార దిశగా చర్యలకు అధికారులను ఆదేశించారు.

## రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** మిర్చి పంటకు తెగుళ్లు సోకి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పివి ఆంజనేయులు అన్నారు. మండలంలోని రామచంద్రపురం, చీమలపాడు గ్రామాల్లో రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మిర్చి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ మిర్చి పంటలకు నల్లితెగులు సోకి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని దీనితో రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది అన్నారు. ఎకరాకు లక్ష రూపాయలు పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేయడంతో సరైన దిగుబడులు రాకపోవడంతో రైతుల పరిస్థితులు అగమ్య గోచరంగాఏర్పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారుల పర్యవేక్షణ కొరవడిందన్నారు. రైతులకు ఎకరాకు లక్ష రూపాయలు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఎం వెంకటరెడ్డి ఎస్ మోహన్ రావు పి ఆనందరావు, రైతులు పి శ్రీనివాసరావు పలువురు పాల్గొన్నారు.



## రైతులు మందులు పిచికారి చేయాలి

### కేవికే సమన్వయకర్త డా. సుధారాణి

**ఘంటసాల, మేజర్ న్యూస్:** మినుము పంటపై శాస్త్రవేత్తలు సూచించిన మేరకే మందులను పిచికారి చేసుకోవాలని రైతులకు కెవికె సమన్వయకర్త డా. సుధారాణి సూచించారు. ఘంటసాల, చల్లపల్లి, మచిలీపట్నం, బంటుమిల్లి, గుడివాడ, గుడ్లవల్లేరు, పమిడిముక్కల మండలాల్లో కేవికే శాస్త్రవేత్తలు చేసినట్టువంటి క్షేత్ర సందర్శనల ప్రస్తుతం సాగు చేస్తున్న మినుము పంటలో రైతులు అధిక మోతాదులో అనవసరమైన రసాయనాలను సూచించిన మందులతో కలిపి విచక్షణా రహితంగా పిచికారీ చేయడం వలన మొక్కల పైన ప్రతికూల ప్రభావం ఏర్పడి ఆకులు మాడి నట్టుగా పెలుసు బారి సులువుగా విరిగిపోతున్నాయి. రైతు సోదరులు అవసరానికి మించి పురుగు మందులను, తెగుళ్ల మందులను ముఖ్యంగా వివిధ రకమైన బలం మందులను కలిపి పంటపై పిచికారీ చేయరాదు అన్నారు. వాటిని వినియోగించిన ఎలాంటి ప్రయోజనం ఉండదు అని అలాంటి వాటిని మోతాదుకు మించి ఇతర రసాయనాలతో కలిపి వాడడం వలన మొక్కలు ఎండిపోవడం, ఆకులు మాడిపోవడం కూడా గమనించడం జరిగింద న్నారు. దయచేసి రసాయనాలను తక్కువగా వాడాలని, సూచించిన మందులను నిర్దేశించిన మోతాదు లోనే వాడాలని శాస్త్రవేత్తలు సూచించారు.

## కల్లు గీత కార్మికులను విభజించడం సరికాదు

### అఖిల భారత గౌడ్ సంఘం ఛైర్మన్ పేరం శివ నాగేశ్వరరావు గౌడ్

**విజయవాడ, మేజర్ న్యూస్:** బ్రాందీ షాపులు కేటాయింపుల విషయం లో కల్లు గీత కార్మికులను విభజించడం సరికాదని అఖిల భారత గౌడ్ సంఘం ఛైర్మన్ పేరం శివ నాగేశ్వరరావు గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గౌడ, శెట్టి బలిజ, ఈడిగ, శ్రీ సైన, యాత, కలాల్, కలారి తదితర కల్లు గీత కార్మిక కుటుంబాలకు చెందిన వారందరూ 16వ జీవో ప్రకారం సమానమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1998 సంవత్సరంలో గౌడ కులంగా నామకరణం చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఆ జీవో ప్రకారం రాష్ట్రంలో ఎక్కడ నుంచి ఆయా కుటుంబాలకు చెందినవారు బ్రాందీ షాపులు పొందేందుకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ మేరకు మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు కు లేఖ వ్రాసినట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ గౌడ్‌ల పట్ల ఏదో ఒక సమస్య సృష్టిస్తూనే ఉందన్నారు. గతంలో రాష్ట్రంలో గౌడ్ లే లేరని ప్రకటించి గౌడ్ కార్పొరేషన్ ను శెట్టి బలిజ కార్పొరేషన్‌గా మార్చి వివాదాన్ని సృష్టించిందని తెలిపారు. ఎన్నికల సమయంలో గౌడ్‌లకు మద్యం దుకాణాల్లో 20శాతం వాటా ఇస్తామని చెప్పి ఇప్పుడు మాట మార్చి 10శాతం ఇచ్చి మోసం చేసిందన్నారు. ఇచ్చిన 10శాతం లో కూడా గౌడ్‌లకు ఉప కులాలు గా ఉన్న 4 కులాలను కొత్త పేర్లు పెట్టి 10 కులాలుగా మార్చి గౌడ్ జాతి విచ్చిన్నానికి కుట్ర చేస్తున్నట్లు స్పష్టంగా కనబడుతోందన్నారు. ఇప్పటికైనా కల్లు గీత వృత్తి చేస్తున్న వాళ్ళందరూ గౌడ్‌గా పిలవబడాలని మహనీయుడు గౌతు లచ్చన్న ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి తమ సమస్య ను అర్ధం చేసుకుని కల్లు గీత కార్మిక కుటుంబం లో జన్మించిన ఏ వ్యక్తి అయినా రాష్ట్రంలో ఎక్కడైనా బ్రాందీ షాపు లైసెన్స్ కొరకు అనుమతి దరఖాస్తు చేసుకునే విధంగా అవకాశం కల్పించాలని కోరారు.

## ప్రతి ఇంటికి, ప్రతి ఇంటి పై సౌర్యశక్తి



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ప్రతి ఇంటికి వారి ఇంటి పైనే సౌరశక్తి పెట్టుకోవడం ద్వారా ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని శుభసంకల్పంతో కేంద్ర ప్రభుత్వం వారి ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజనను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీశా ఆదేశాల, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సూచనల మేరకు మంగళవారం ఉదయం సర్కిల్ 1 పరిధిలో భవానిపురం శివాలయం సెంటర్ నుండి స్వాతి థియేటర్ వరకు, సర్కిల్ 2 పరిధిలో బి ఆర్ టి ఎస్ రోడ్డు నుండి గవర్నమెంట్ ప్రెస్ వరకు ర్యాలీను నిర్వహించారు. ఈ ర్యాలీ ద్వారా ప్రజలకు సౌర్య విద్యుత్ ద్వారా కలిగే ప్రయోజనాలు, విద్యుత్ ఆదా, కేంద్ర ప్రభుత్వం పథకం ద్వారా వస్తున్న సబ్సిడీ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. సూర్యగర్ ముఫ్త్ బిజిలి యోజన ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులు ఇంటికి వెళ్లి వారిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్, ఆర్డీవో కే చైతన్య, కార్పొరేటర్లు శర్వాణి మూర్తి, గుడివాడ నరేంద్ర రాఘవ, జోనల్ కమిషనర్ రమ్య కీర్తన, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రామ కోటేశ్వరరావు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# పాండురంగారావు రూ.25వేల ఆర్థిక సాయం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** పోతేపల్లి పంచాయతీ పరిధిలోని ఉల్లిపాలెం గ్రామానికి చెందిన చిల్లా పాండురంగరావు ఇటీవల ప్రమాద బారినపడి ఒక కంటి చూపుతో పాటు వినికిడిని పూర్తిగా కోల్పోవడం జరిగింది. 3 సంవత్సరాల క్రితం ప్రమాదంలో తండ్రిని కోల్పోయిన,పాండురంగారావుకు జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ అండగా నిలిచారు. పోతేపల్లి జనసైనికుల సహకారంతో నిన్న రాత్రి పాండురంగారావును పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు 25 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పోతేపల్లి జనసేన నాయకులతో కలిసి బండి రామకృష్ణ అందజేశారు. రామకృష్ణ మాట్లాడుతూ కంటిచూపుతో పాటు వినికిడిని కోల్పోయిన పాండురంగారావును అన్ని విధాల ఆదుకుంటామని రాష్ట్ర మంత్రికొల్లు రవీంద్ర మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వ పరంగా సహకారాన్ని అందిస్తామని,కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. తమ కష్టార్జితం నుండి కొంత భాగాన్ని ఆపదలో ఉన్న వారికి అందించడంలో పోతేపల్లి జనసేన సైనికులు ప్రతి ఒక్కరికి ఆదర్శమని రామకృష్ణ అన్నారు. పోతేపల్లి పంచాయతీ పరిధిలో ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి తమ వంతు ఆర్థిక చేయూతని అందించారని పోతేపల్లి జనసేన నాయకుల్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డం రాజు,పోతేపల్లి జనసేన నాయకులు బండిశివ, వేముల వెంకటేశ్వరరావు, తోటరాజేష్, శ్రీపతిచంద్రం, పెన్నేరు సుబ్రహ్మణ్యం,వీర్నాల వీర బాబు, పిప్పళ్ళ తిరుమలరావు,సమ్మెటబాబు, బండిచంటి,కటికుల సుబ్బారావు పోతేపల్లి జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ వినియోగంపై జనార్ధపురంలో బైక్ ర్యాలీ



**నందివాడ,మేజర్ న్యూస్:** హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం, హెల్మెట్ వినియోగాన్ని తప్పనిసరి చేస్తూ, రోడ్డు భద్రత పై అవగాహన కల్పించేందుకు, జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు ఐపీఎస్ ఆదేశాల మేరకు నందివాడ ఎస్.ఐ కె.శ్రీనివాస్ తన సిబ్బంధితో కలిసి మంగళవారం జనార్ధనపురం గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై కె.శ్రీనివాస్ మాట్లాడుతు రోడ్డు ప్రమాదాల సమయంలో హెల్మెట్ ధరించడం ప్రాణాలను రక్షించే ప్రధానమైన చర్య. ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణ రక్షణ పొందడం మాత్రమే కాకుండా, నూతన తరాలకు ఆదర్శంగా నిలవాలని ఆయన వివరించారు. ఈ ర్యాలీ సందర్భంగా, హెల్మెట్ ధరించకపోతే జరిమానాలు విధించడం ద్వారా హెల్మెట్ వినియోగం పెరుగుతుంధని,సురక్షితమైన రోడ్డు ప్రయాణం కోసం ప్రతి ఒక్కరూ మెలకువగా ఉండాలని హితవు పలికారు.ప్రతిరోజు ఎన్నో రోడ్డు ప్రమాదాలను చూస్తున్నాం ఎన్నో కుటుంబాలు రోడ్డు పడుతున్నాయన్నారు. అటువంటి పరిస్థితులు మీ వరకు రాకుండా ఉండాలంటే హెల్మెట్ తప్పకుండా దరించాలని ఎస్.ఐ.కె.శ్రీనివాస్ సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందీ,శక్తి బృందం ద్విచక్ర వాహనదారులు నందివాడ మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్లు పరిశీలన



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** పులిగడ్డలోని సీసీ రహదారులను సర్పంచ్ పరిశీలించారు మండల పరిధిలోని పులిగడ్డ గ్రామపంచాయతీ పాతకోటలో 320 మీటర్ల రహదారికి 24 లక్షల రూపాయల వ్యయముతో ఏర్పాటు చేస్తున్న సీసీరహదారులను మంగళవారం సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ పరిశీలించారు వీరితో పాటు ఇంజనీరింగ్ అసిస్టెంట్ భార్గవ్ కాంట్రాక్టర్ మండలి పవన్ వెల్ఫేర్ అసిస్టెంట్ వెంకటేశ్వరరావు గ్రామస్తులు తో పాటు పలువురు పాల్గొన్నారు.

## గీతా మందిరంలో ప్రత్యేక పూజలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** స్థానిక గీతా మందిరంలో పెద్దము క్తేవి ఆశ్రమ పీఠాధిపతి గోరా కృష్ణ స్వామిజీ ప్రత్యేక పూజలు నిర్వ హించారు. శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారి ఆలయ ఆవరణలో 108 రోజుల హనుమాన్ చాలీసా పారాయణం మహా యజ్ఞం జరుగుతున్న సందర్భంగా మంగళవారం స్వామీ జీ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం మహా యజ్ఞం జరుగుతున్న ఆస్థానమండపంలో స్వామివా రిని దర్శించి మహా యజ్ఞంలో పాల్గొన్న మహిళా భక్తులను ప్రత్యేకంగా అభినందించారు. కలియుగంలో హ నుమాన్ చాలీసా పారాయణం ఆవశ్యకత ఉన్నదని ఈ తరహా పారాయణా లను ప్రోత్సహించాలని కోరారు గీతా మందిరంలో స్వామీజీని నూతన వస్త్రా లతో గీతా మందిర కమిటీ చైర్మన్ హరి బాబు ఘనంగా సత్కరించారు అర్చక స్వాములు నరసింహమూర్తి రఘులు భక్తులకు తీర్ధ ప్రసాదాలను వితరణ చేశారు. తొలుతగా స్వామీజీని పూర్ణకుంభముతో స్వాగతం పలకగా హనుమాన్ చాలీసా మహా యజ్ఞ నిర్వాహకులు చిట్టా ప్రసాద్, అన్నపరెడ్డి హిమగిరి ప్రసాదు, శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ తోట శ్యామ్ కిషోర్ నాయుడు, మహిళా భక్తులు స్వామీజీని నూతన వస్త్రాలతో ఘనంగా సత్కరించారు.

## శివాలయంలో భారీ అన్నసంతర్పణ

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మాస శివరాత్రి పురస్కరించుకుని స్థానిక శివాలయంలో ఐదు వేల మంది భక్తులకు భారీ అన్న సంతర్పణ నిర్వహించారు.. రాజరాజేశ్వరి సహిత రాజశేఖర్ స్వామివారి దేవస్థానంలో మంగళవారం మాస శివరాత్రి పురస్కరించుకొని ఆలయ ప్రధాన అర్చకులు సంతోష్ పవన్ కుమార్ స్వామివారికి విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించి స్వామి వారికి అన్నాభిషేకం చేశారు. ఈ సందర్భంగా భక్తులు విరివిగా తరలివచ్చి లింగాష్టకం, లలితా సహస్రనామ పారాయణం, సామూహికంగా నిర్వహించి స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. అన్నసంతర్పణ లో దాదాపు 5 వేల మంది భక్తులు పాల్గొన్నారని నిర్వాహకులు తెలిపారు ఈ సందర్భంగా భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కార్య నిర్వహణ అధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు ఆలయ సిబ్బంది స్వయంగా పర్యవేక్షించారు.

# అర్చకులు, పురోహితుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి త్వరలో తీసుకువెళ్తాం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలోని శ్రీ గాయత్రి బ్రాహ్మణ పురోహిత సేవా సంఘం కార్యవర్గ సమావేశం మంగళవారం నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ అర్చక, పురోహిత సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు,లోల్లా కుటుంబ శాస్త్రి, తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా ప్రచార కార్యదర్శి, పి. వి. ఫణి కుమార్ లు పాల్గొని మాట్లాడుతూ,రాష్ట్రంలో అర్చక, పురోహితులు అనేక రకాలైన సమస్యలను ఎదుర్కొంటున్నారని, ఆ సమస్యలను రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తామని తెలిపారు.ముఖ్యంగా వేద పండితులకు నారా లోకేష్ ఎన్నికల వాగ్దానంలో చేసిన విధంగా మూడు వేల రూపాయలు నిరుద్యోగ భృతి అందిస్తున్నారని, అర్హులైన వారు అప్లై చేసుకోవచ్చు అన్నారు.త్వరలోనే బ్రాహ్మణ కార్పొరేషన్ కు చైర్మన్, డైరెక్టర్ల నియామకం జరుగుతుందని, నిరుపేదలైన బ్రాహ్మణులు అందరికీ బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా అనేక రకాలైన సంక్షేమ పథకాలు మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ, వల్లభనేని బాలశౌరి జిల్లాలోని ఎమ్మెల్యేల సహకారంతో కృష్ణాజిల్లాలో అందచేస్తాము అని తెలిపారు. త్వరలో జరగబోయే దేవాలయాల కమిటీలలో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి,పవన్ కళ్యాణ్ లు బ్రాహ్మణులకు ప్రతి దేవాలయంలోనూ సభ్యుడిని తీసుకునేలా జీవో జారీ చేశారని,అది ఎంతో ఆనందించదగిన విషయమని, చంద్రబాబుకు, పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలుపుతున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో గాయత్రి బ్రాహ్మణ పురోహిత సేవా సంఘం మచిలీపట్నం అధ్యక్షుడు, లక్కా వజ్జుల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి, రెండు చింతల సూర్యనారాయణ శర్మ, కోశాధికారి,తంగిరాల కుమార్ శర్మ, సభ్యులు, రేమణి రాము, చిత్రపు లీలా ప్రసాద్, జొన్నలగడ్డ శ్రీనివాస్, పిల్లలమర్రి శ్రీను, మన్నవ రామకృష్ణ, కృత్తివెన్ను ప్రసాద్, జొన్నలగడ్డ సాయి తదితరులు పాల్గొన్నారు.అనంతరం ఆంధ్ర ప్రదేశ్ బ్రాహ్మణ, అర్చక సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన కుటుంబ శాస్త్రిని తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా ప్రచార కార్యదర్శి, పి. వి. ఫణి కుమార్ తో పాటుగా శ్రీ గాయత్రి బ్రాహ్మణ పురోహిత సేవా సంఘం మచిలీపట్నం సభ్యులు ఘనంగా సత్కరించారు.

# ముఖ్యమంత్రి మొదటి సంతకం ఏమైంది?

## మెగా డిఎస్సీ నోటిఫికేషన్ తక్షణమే ప్రకటించాలని ధర్నా రాస్తారోకో



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రమాణ స్వీకారం సందర్భంగా మెగా డీఎస్సీ పై చేసిన మొదట సంతకం హామీ ఎమైందని డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.రామన్న విమర్శించారు. మంగళవారం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా అవనిగడ్డలో స్థానిక గ్రంథాలయం నుంచి మొయిన్ రోడ్డు సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. రామన్న మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మెగా డీఎస్సీ కోసం గత ప్రభుత్వంలో అనేక పోరాటాలు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించామని తెలిపారు. మెగా డీఎస్సీ పోరాటం ఎన్నికల ముందు రాజకీయ ఎజెండాగా మారిందని గుర్తుచేశారు. ఆనాడు మేము అధికారంలోకి వస్తే మొదటగా అమలు చేసేది మెగా డీఎస్సీ అని చెప్పి ఎన్నికల ముందు యువతకు హామి ఇచ్చి నేడు కాలయాపన చేయడం అన్యాయమని అన్నారు. ఇప్పటికే డిఎస్సీ లేక ఏడేళ్లు అవుతుందని ఇంకా ఓపిక పట్టే పరిస్థితి యువతకు లేదని పోరాటాలతోనే ప్రభుత్వానికి సమాధానం చేబుతాం అని హెచ్చరించారు. కనీసం విద్య శాఖ మంత్రి అయినా పలనా రోజు డిఎస్సీ షెడ్యూల్ ఇస్తామని చెప్పే ప్రయత్నం చేయడం లేదు విమర్శించారు. రాష్ట్రంలో దాదాపు 10 లక్షల మంది నిరుద్యోగులు డీఎస్సీ కోసం ఎదురు చూస్తున్నారని వారికి రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. చదవాలా? వద్దా? తెలియక గందరగోళంలో డిఎస్సీ అభ్యర్థులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జీవో 117 రద్దు చేసి ప్రభుత్వ విద్య రంగాన్ని పటిష్టం చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ప్రకటించిన 16 వేల ఉపాధ్యాయ పోస్టులకు తక్షణమే నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. శాంతియుతంగా ప్రభుత్వ హామీని అమలు చేయాలని పోరాడుతున్న వారిపై పోలీసు అతి ఉత్సాహం చూపుతున్నారని విమర్శించారు. నిరసన తెలిపే వారి పై దురుసుగా ప్రవర్తించడం మంచి పద్ధతి కాదని అన్నారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ నాయకులు, డిఎస్పీ అభ్యర్థులు రాఘు, ప్రవీణ, శీను, పవని, లక్ష్మి, రాజు, కృష్ణ,అంజనేయులు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# గన్నవరం అభివృద్ధి కోసం ఓ కమిటిని ఏర్పాటు చేయాలి

**గన్నవరం, జనవరి 28, మేజర్ న్యూస్ :** గన్నవరం నియోజకవర్గ అభివృద్ధి కట్టుబడి ఉన్నానని ఆ దిశగా పని చేస్తున్నట్లు ఏపి ప్రభుత్వ విప్, గన్నవరం నియోజక వర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ స్పష్టం చేశారు. మంగళవారం ఉదయం గన్నవరం గాంధీ బొమ్మ సెంటర్ లోని మహాత్మ గాంధీ విగ్రహాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా గాంధీ బొమ్మ వద్ద చిరువ్యాపారులకు ఇబ్బంది కలిగించకుండా సుందరీకరణ పనులు చేయాలని కోరారు. అనేక మంది ఈ నేషనల్ హై వే గుండా ప్రయాణం చేస్తారని అటువంటి ప్రదేశంలో ప్రస్తుతం ఉన్న గాంధీ బొమ్మ ప్రదేశంలో కొత్త గాంధీ బొమ్మ ను ఏర్పాటు చేయాలని దానికి సంబంధించిన నిధులు కేటాయించాలని లేని పక్షంలో తన సొంత నిధులతో విగ్రహాన్ని ఏర్పాటుచేస్తానని తెలిపారు. గన్నవరం అభివృద్ధి కోసం ఓ కమిటి ని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు. అనంతరం గన్నవరం ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, ఎంపీ వల్లభనేని బాలశౌరి అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎంపీ హాస్పిటల్ సూపర్నెంట్ డాక్టర్ శారమ్మ తో భేటీ అయ్యి ఆసుపత్రిలో ప్రాథమిక అవసరాలు గుర్తించి అత్యాధునిక వైద్య పరికరాలు ఆసుపత్రికి కావాల్సిన మరమత్తుల తదితర అంశాలపై అరా తీశారు. రోగుల అవసరార్థం అదనంగా మరో నాలుగు గదులు ఏర్పాటు చేసి, మరుగుదొడ్లు, నిర్మాణాలకు



మరమత్తులకు ఎంపి లాడ్స్ నుండి నిధులను కేటాయిస్తామని హామి ఇచ్చారు. ఈ ఆసుపత్రి ని 100 పడకల ఆసుపత్రిగా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వార్డుల్లో ఇన్ పేషెంట్ల వద్దకు వెళ్లి, రోగుల ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. గన్నవరం గవర్నమెంట్ హాస్పిటల్లో పారిశుద్ధ్యం లోపించిందని, రోగులపట్ల నిర్లక్ష్య వైఖరి వహిస్తున్నారని హాస్పటల్ సిబ్బంది, వైద్యుల పై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# వేలేరులో ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ పనులు ప్రారంభం



**హనుమాన్ జంక్షన్, జనవరి 28, మేజర్ న్యూస్ :** బాపులపాడు మండలం వేలేరు గ్రామంలో ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ పథకం పనులను రాష్ట్ర రైతు సమైక్య కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు మంగళవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మంగా తీసుకొని చాలా పెద్ద ఎత్తున నిధులను కేటాయించినటువంటి ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ అనే పథకం ఈ సంవత్సరం వెలేరు గ్రామంలో 2025 సంవత్సరమునకు గాను ఈ రోజున పనులు ప్రారంభించారు. ఇందులో భాగంగా ఈ గ్రామంలో ఉన్నటువంటి అన్ని చెరువులు, కుంటలు, చెరువులకు నీళ్లు వచ్చేటటువంటి కాలువలు, చెరువులు నుంచి పంటపొలాలకి వెళ్లే కాలువలు అన్నీ కూడా ప్రతిపాదన సిద్ధం చేసి సాంక్షన్ తీసుకోవడం జరిగింది. అట్లాగే ఈ గ్రామంలో ప్రత్యేకించి 13 చెరువులు ఉన్నాయి, కుంటలు కొన్ని సాగునీటి లేని చెరువులు కొన్ని సాగునీటి చెరువులు కొన్ని ఉన్నాయి. ప్రత్యేకించి జిల్లాలో ఎక్కడా లేనివిధంగా నాలుగు సాగునీటి చెరువులు ఉన్నాయి, వాటన్నిటికి కూడా ఎలక్షన్ జరుపుకున్నాం. అట్లాగే నాగార్జున సాగర్ లెఫ్ట్ కెనాల్ లో బాపులపాడు మేజర్ లో చివరి ప్రాంతమైన ఈ వేలేరు బాపులపాడు గ్రామాలకు సంబంధించిన నీటి సంఘాల సంబంధించిన ఎలక్షన్లు కూడా ఏకగ్రీవంగా జరుపుకోవడం జరిగింది. జాబ్ కార్డులు ఉన్న వాళ్ళందరూ కూడా ప్రతి ఒక్కరికి 100 రోజు లు పని దినాలు కల్పించాలని ఉద్దేశంతో ఈ పథకం అమలు జరుగుతుంది. దీనికి ఎవరైనా సరే జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు కూడా పనిలో పాల్గొని, జాబ్ కార్డు ఎవరికైతే లేదో వాళ్ళు అధికారులు చెప్పినటువంటి నిబంధనల ప్రకారం పోస్ట్ ఆఫీస్ లో కనుక బ్యాంక్ అకౌంట్ ప్రారంభించుకుంటే మంచి దని సలహా ఇచ్చారు కాబట్టి ఆ ప్రకారం కొత్త జాబ్ కార్డు అప్లై చేసుకొని త్వరితగతిన వచ్చేటట్టుగా మీ కార్డు ఇప్పిస్తాం. కార్డులు ఇచ్చిన మరుసటి రోజు అట్లా ప్రతి వ్యక్తి కూడా తప్పనిసరిగా వంద రోజులు పని దినాలు కల్పించే విధంగా ఈ కార్యక్రమాల అమలు అవుతున్నాయి. ఈ గ్రామంలో ఉన్న ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత మనం సుమారుగా గ్రామంలో 80 లక్షల రూపాయలు పైగా సిమెంట్ రోడ్లు వేసుకుంటున్నాం. అంతేకాకుండా రాబోయే రోజుల్లో హరిజనవాడలో ముందుగా డ్రైన్లు పూర్తిస్థాయిలో చేయాలనే ఉద్దేశంతో దానికి కొత్త ప్రతిపాదన సిద్ధం చేసి పంపించాం. ఇవన్నీ కూడా ఈ ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ నిధులు ద్వారానే ఎక్కువగా రాటానికి అవకాశం ఉంది కాబట్టి ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి. దీంతో పాటు కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత ప్రత్యేకించి రోడ్లమీద ప్రత్యేకమైన దృష్టి పెట్టి కొత్తగా సిమెంట్ రోడ్లు గ్రామాల్లో ఇచ్చారు. అట్లాగే జలజీవన్ మిషన్ ద్వారా కూడా మనకి నిధులు రాబోతున్నాయి. దీంట్లో కూడా ఎక్కడైతే నీటి అవసరాలు ఎక్కువగా ఉన్నాయో, ట్యాంక్ కట్టే అవకాశం ఉన్నచోట ఎస్టీ కాలనీలో కొత్త ట్యాంక్ ప్రతిపాదన పంపించాం. ఈ ప్రభుత్వం ద్వారా ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మన గ్రామాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్లడానికి మీరందరూ సహకరిస్తారని కోరుతూ ప్రభుత్వం కేటాయించినటువంటి నిధులు సద్వినియోగం చేసుకుందాం. ఇంకా ఏమైనా ప్రతిపాదనలు ఉంటే ఎక్కడైనా మర్చిపోయిన సరే తెలియజేయండి, వాటికి కూడా ఎమ్మెల్యే ద్వారా మళ్ళీ శాంక్షన్ తీసుకుని ఈ పనులు మరింత అభివృద్ధి చేసుకుందాం అని తెలియజేస్తున్నాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కన్వీనర్ ఆవిర్నేని భవానీశంకర్, మాజీ ఎంపీటీసీ సభ్యులు గోళ్ళ శివ నాగమల్లేశ్వరరావు, రైతులు, గ్రామస్తులు, ఫీల్డ్ అసిస్టెంట్, మేట్లు, ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ కూలీలు, పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.



## మెగా డీఎస్సీ వెంటనే విడుదల చేయాలి : గౌతమ్

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మెగా డిఎస్సి ని వెంటనే విడుదల చేయాలని కోరుతూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసనకార్యక్రమానికి యువ నేత వైసిపి అభిమాని బడే గౌతం హాజరై డీఎస్సీ విద్యార్థులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మన రాష్ట్రంలోని డీఎస్సీ అభ్యర్థులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు ప్రభుత్వం ఏర్పడగానే మొట్టమొదటి సంతకం మెగా డీఎస్సీ విడుదల చేస్తామని చెప్పి సంతకం చేసి ఇచ్చిన హామీని మరిచి ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. ప్రస్తుత ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అవనిగడ్డ లో నిర్వహించిన వారాహి యాత్ర సందర్భంగా ఎన్నికల ప్రచార సమయంలోను మెగా డీఎస్పీ విడుదలపై ఇచ్చిన హామీలను మరిచారని,ప్రభుత్వం వెంటనే స్పందించి మెగా డీఎస్సీ విడుదల చేయాలని గౌతమ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు, డిఎస్పీ అభ్యర్థులు రాఘు, ప్రవీణ, శీను, పావని, లక్ష్మి, రాజు, కృష్ణాఅంజనేయులు, నగేష్ పాల్గొన్నారు.

## పొట్లూరి రామకృష్ణ 61వ జయంతి వేడుక



**గుడివాడ, మేజర్ న్యూస్:** కేబుల్ వ్యవస్థకు అంకురార్పణ చేసి ఎంతో మందికి ఉపాధి కల్పించిన మహనీయులు పొట్లూరి రామకృష్ణ అని గుడివాడ సిటీకేబుల్ ఎండి కొల్లి నారాయణ ప్రసాద్ అన్నారు. గుడివాడ పట్టణం రాజేంద్రనగర్ లోని సిటీ కేబుల్ కార్యాలయంలో సిటీ కేబుల్ వ్యవస్థాపకులు స్వర్గీయ పొట్లూరి రామకృష్ణ 61వ జయంతి వేడుకలు మంగళవారం మధ్యాహ్నం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పొట్లూరి రామకృష్ణ చిత్రపటానికి సిటీకేబుల్ ఎండి కొల్లి నారాయణ ప్రసాద్, ఏఎండి ఈడుపుగంటి అర్జునరావు,, నండూరి సీతారామరాజు సిటీకేబుల్ ఉద్యోగులు సిబ్బంది పూల మాలలతో ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిటీకేబుల్ ఆపరేటర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం అడుగులు



**గన్నవరం, జనవరి 28, మేజర్ న్యూస్ :** మత్స్యశాఖ ఆధ్వర్యంలో పి ఎం ఎం ఎస్ వై పథకం కింద గన్నవరం మండలం, మెట్లపల్లి గ్రామంలోని బ్రహ్మ లింగయ్య చెరువులో ప్రభుత్వ విప్, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావ్ చేపపిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. మత్స్యకారులకు ఆర్థిక చేయూత, జీవనోపాధి లక్ష్యంగా చేప పిల్లల విడుదల కార్యక్రమం చేపడుతున్నామన్నారు. గన్నవరం నియోజకవర్గానికి వరంగా ఉండాల్సిన బ్రహ్మలింగ చెరువు అక్రమార్కులకు వరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేసారు. గత ప్రభుత్వంలో పూడికతీత పేరుతో మట్టిని అమ్ముకున్నారని ఆరోపించారు. బ్రహ్మలింగం చెరువు అంశం పై విజిలెన్స్ ఎంక్వయిరీ జరుగుతుందని చెప్పారు. మట్టి ఎంత మేర తవ్వారో, ఎంత అవినీతికి పాల్పడ్డారో విజిలెన్స్ ఎంక్వయిరీ లో తేలుతుందన్నారు. ఊరు కు సంబంధించిన చెరువులు కబ్జాకు గురవుతున్నాయని, చెరువులను కాపాడుకునేందుకు ప్రభుత్వంతో పాటు ప్రజలు కూడా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# పాకిస్తాన్ కాలనీ కాదు.. ఇకపై భగీరథ కాలనీ

**ప్రత్యేక కేంద్రాల ద్వారా ఆధార్ చిరునామాలో మార్పుచేశాం**

**ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**




**ఎన్‌టీఆర్ జిల్లా, జనవరి 28, మేజర్ న్యూస్ :** విజయవాడ అర్బన్ 62వ డివిజన్ పరిధిలో ప్రస్తుతం పాకిస్తాన్ కాలనీగా పిలుస్తున్న ప్రాంతాన్ని చట్ట ప్రకారం భగీరథ కాలనీగా నామకరణం చేయడం జరిగిందని, ఈ ప్రాంత నివాసితుల్లో ఇప్పటి వరకు సుమారు 60 మంది ఆధార్ చిరునామాను మార్చడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. గతంలో పలువురు ప్రజాప్రతినిధులతో పాటు రాష్ట్ర సగర్ రాజపుత్ (క్షత్రియవర్ణ సగర) సేవా సమితి సభ్యులు, స్థానికులు సమర్పించిన విజ్ఞప్తి లేఖలను పరిగణనలోకి తీసుకొని ఏపీ మున్సిపల్ కార్పొరేషన్ చట్టంలోని సెక్షన్ 418 ప్రకారం భగీరథ కాలనీగా నామకరణం చేసే అంశాన్ని కౌన్సిల్ ముందుంచడం జరిగిందన్నారు. సదరు కౌన్సిల్ తీర్మానాన్ని ఆమోదించి ఉత్తర్వులు జారీచేసిన మీదట ఈ ప్రాంత నివాసితులకు సంబంధించిన ఆధార్ కార్డుల్లో చిరునామాను మార్చేందుకు మూడు ప్రత్యేక ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేసి మున్సిపల్, గ్రామ వార్డు సచివాలయ విభాగం, రెవెన్యూ, ఆధార్ అధికారులు సమన్వయంతో చిరునామాలను మార్పు చేయడం జరిగిందన్నారు. దాదాపు 270 మందికిగాను పాకిస్తాన్ కాలనీగా ఉన్న 80 మందిలో ఇప్పటికే 60 మంది చిరునామాను మార్పినట్లు వివరించారు. ఇంకా ఎవరైనా ఉంటే ఆధార్ కేంద్రాన్ని సందర్శించి, చిరునామాను మార్చుకోవచ్చని తెలిపారు. ఇప్పటినుంచి సంబంధిత ప్రాంతాన్ని భగీరథ కాలనీగా అధికారికంగా పిలవబడుతుందని లక్ష్మీశ ఆ ప్రకటనలో వివరించారు.



## నవ సమాజ నిర్మాణానికి సోపానాలు నాటికలు

**వేములు హజరత్తయ్యగుప్తా**

**విజయవాడ మేజర్ న్యూస్ :** చలనచిత్రాలకు మాతృక రంగస్థలం అని, సమాజానికి చైతన్య కారకాలు నాటికలని, నవ సమాజ నిర్మాణానికి సోపానాలే నాటికలని తపస్వి కల్చరల్ ఆర్ట్స్ అధ్యక్షుడు వేముల హజరత్తయ్య గుప్తా అన్నారు. తపస్వి కల్చరల్ ఆర్ట్స్, ఆంధ్ర నాటక కళా సమితి, కొడాలి బ్రదర్స్ సంయుక్త ఆధ్వర్యంలో డాక్టర్ నందమూరి తారక రామారావు కళాపరిషత్ వారి 8వ ఉభయ తెలుగు రాష్ట్రాల ఆహ్వాన నాటకోత్సవాలలో రెండవ రోజు మంగళవారం హనుమంతరాయ గ్రంథాలయ కళావేదికపై జరిగిన సభకి ఆయన అధ్యక్షత వహించి ప్రసంగిస్తూ నాటక రంగం తిరిగి వైభవం సంపాదించు కోవాలంటే ప్రేక్షక ఆదరణ, ప్రభుత్వ సహకారం అవసరం అని ఇప్పుడు వస్తున్న ప్రేక్షకుల సంఖ్య చూస్తే ఆశాజనకంగా వుంది అన్నారు. కార్యక్రమాలను ఆంధ్ర నాటక కళా సమితి గౌరవాధ్యక్షుడు డాక్టర్ కామినేని పట్టాభిరామయ్య జ్యోతి ప్రజ్వలన చేయగా స్వాగత వచనాలను తపస్వి వ్యవస్థాపకుడు సూర్యదేవర జగన్నాధరావు చేశారు. వేదికపై గౌరవ, ఆత్మీయ అతిథులుగా ఆర్ మల్లికార్జునరావు, ఎం సంజీవి, పువ్వాడ సుధాకరరావు, వల్లభనేని రాజేశ్వరి తదితరులు పాల్గొని ప్రముఖ రచయిత డాక్టర్ పొట్లూరు సుబ్రహ్మణ్యంను ఘనంగా సత్కరించారు. అదే వేదికపై ప్రథమ ప్రదర్శనగా తపస్వి కల్చరల్ ఆర్ట్స్ సమర్పణలో ఎం సంజీవి నాటకీకరణతో పిళ్లా నటరాజ్ దర్శకత్వం వహించిన మహాప్రస్థానం నాటిక ప్రదర్శితమైంది. ద్వితీయ ప్రదర్శన కళాభినయ, విశాఖపట్నం సమర్పణలో పిటి మాధవ్ రచించిన డాక్టర్ కవి ప్రసాద్ దర్శకత్వం వహించిన ఓ కాశీవాసా రావయ్య నాటిక ప్రదర్శితమైంది.

## నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్, సభ్యుల ప్రమాణ స్వీకారంలో ఎమ్మెల్యే



**పామర్రు జనవరి 28 మేజర్ న్యూస్ :** విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో మంగళవారం జరిగిన ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ సదాశివమ్, పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవంలో పామర్రు శాసన సభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ కార్పొరేషన్ ద్వారా నాయి బ్రాహ్మణుల ఆర్థిక అభివృద్ధికి కృషిచేయాలని చైర్మన్ సదాశివం, పాలకమండ సభ్యులను ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన సదాశివంను అభినందించి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, టిటిడి పాలక మండలి సభ్యుడు శాంతారాం, సంఘ నాయకులు దాలిపర్తి ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీకి వెన్నుముక బీసీలు





**యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్**

**విజయవాడ, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం స్థాపించిన నాటి నుంచి నేటి వరకు కూడా బీసీలంతా పార్టీకి వెన్నుముకగా నిలిచారని టిడిపి యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్ తెలిపారు. మంగళవారం ఉదయం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయి బ్రాహ్మణ వెల్ఫేర్, డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి టిడిపి యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్ హాజరై నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోట సదాశివం, డైరెక్టర్ల అభినందనలు తెలియజేశారు. నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోట సదాశివంకు బొకే అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా గద్దె క్రాంతి కుమార్ మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా బీసీ కార్పొరేషన్ ద్వారా నాయి బ్రాహ్మణులకు సబ్సిడీ లోన్ తో పాటు ఆదరణ పథకం ద్వారా కుల వృత్తులకు సంబంధించిన పరికరాలు అందజేశారని తద్వారా నాయి బ్రాహ్మణ స్వయం ఉపాధి మార్గాలు పెరిగాయి అన్నారు. గత ప్రభుత్వంలో కార్పొరేషన్లను జగన్మోహన్ రెడ్డి నిర్వీర్యం చేశారని నిధులు విధులు లేకుండా కేవలం చైర్మన్ పదవులు కేటాయించి వారిని నేమ్ బోర్డ్ లకు విసిటింగ్ కార్డులకు పరిమితం చేశారన్నారు.

## బార్ అసోసియేషన్ న్యాయవాదులు నిరసన ర్యాలీ



**జగ్గయ్యపేట, జనవరి 28, మేజర్ న్యూస్ :** బార్ అసోసియేషన్ న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన ర్యాలీగా తరలివెళ్ళి తహసీల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. బార్ అసోసియేషన్ న్యాయవాది బెజవాడ బిక్షమయ్యపై పోలీస్ ల అక్రమ చర్యలను ఖండిస్తూ జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు ఆధ్వర్యంలో న్యాయవాదులు మంగళవారం కోర్టు విధులను బహిష్కరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా న్యాయవాదులు ర్యాలీగా తరలి వెళ్ళి జగ్గయ్యపేట తహసీల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బత్తుల వెంకటరామయ్య, యర్రమాసు ధనుంజయుడు, రాయపూడి శ్రీనివాసరావు, పసుపులేటి సత్య శ్రీనివాసరావు, ఎం.కృష్ణయ్య, ఎం.ఆంజనేయులు, కె.శ్రీనివాసరావు, రావూరి ప్రసాద్,పూల నాగరాజు, దాసరి నాగేశ్వరావు, కె.ప్రతాప్ రెడ్డి, జగ్జీవన్ రావు, కరిసే.రత్నబాబు, శ్రీధర్,అశోక్, శేషకుమారి, అమ్ములు తదితరులు పాల్గొన్నారు.

# సాగు నీటి కాలువలు పరిశీలించిన ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు





**నందిగామ, జనవరి 28, మేజర్ న్యూస్:** రామచంద్రపురం హెడ్ రెగ్యులేటర్ వద్దకు 1700 వందల క్యూసెక్కులు, తెలంగాణ నుండి రావలసి ఉండగా కేవలం 7,8 వందల క్యూసెక్కులు మాత్రమే నీరు వస్తుందని అందువల్ల అన్ని ప్రాంతాలకు సాగునీరు అందించలేని పరిస్థితులు ఏర్పడ్డాయని ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు అన్నారు. మంగళవారం నాడు కాలువలు పరిశీలించిన అనంతరం వీరబాబు మాట్లాడుతూ తెలంగాణ నుండి 32.25 టీఎంసీలు సాగర్ జలాలుజోన్ 2,జోన్ 3,లకు రావలసి ఉండగా ఇప్పటివరకు సుమారు 11 టీఎంసీలు సాగర్ జలాలు విడుదలయ్యాయి అని ఇంకా 21టీఎంసీలు సాగర్ జలాలుజోన్ 2,జోన్ 3లకు అందవలసి ఉన్నదని వారు తెలియజేసినారు. జోన్ 2,జోన్ 3ల లో, సాగర్ కాలువలపై గత 5 సంవత్సరాల వైసిపి విధ్వంస పాలనలో ఒక రూపాయి కూడా ఖర్చు చేయలేదని అందువల్ల సాగర కాలువలపై అనేక పనులు చేపట్టవలసిన అవసరం ఉన్నదని తక్షణము అందుకు అవసరమైన ఎస్టిమేట్లను తయారు చేయాలని అధికారులను ఆదేశించారు, సాగర్ కాలువలకు వస్తున్న నీటిని సక్రమంగా వినియోగం కోసం, వారు బంది,పద్ధతిని అమలు చేయాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ల గోపాలకృష్ణ డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ లు, 1 గంధ్ర ప్రసాద్ (ఎర్రమాడు )2 తానూరు హనుమంతరావు( గంపలగూడెం )3 కటారి కోటేశ్వరావు (కూనప రాజు పర్వ)4 గుమ్మడి వెంకటస్వామి( మైలవరం )5 కొల్లి వెంకట శ్రీనివాసరెడ్డి( రెడ్డిగూడెం )6 పామర్తి శ్రీనివాసరావు (నున్న)7 ఐనుగంటి శోభన్ బాబు (కోడూరు )8 కాపా రాంబాబు (జుజ్జూరు )9 రాపర్ల బాలకృష్ణ (ముసునూరు )10 దేవినేని సత్యనారాయణ( మడిచర్ల) తదితరులు పాల్గొన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు **ఎన్.వెంకట్,** ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999